# ప్రవర్తనా నియమావళి

VESUVIUS

# మహత్వపూర్ణ విషయాలు

మా ప్రవర్తనా నియమావళిలో 8 కీలకాంశాలున్నాయి :

1. ఆరోగ్యం, భద్రత మరియు పర్యావరణం
2. వాణిజ్యం, ఖాతాదారులు, ఉత్పత్తులు మరియు సేవలు
3. లంచాలు మరియు అవినీతికి వ్యతిరేక విధానం
4. ఉద్యోగులు మరియు మానవహక్కులు
5. వెల్లడించడం మరియు పెట్టుబడిదారులు
6. ప్రభుత్వం, సొసైటి మరియు స్థానిక సమాజాలు
7. ఆసక్తుల వైరుధ్యం
8. పోటీదారులు

# 01

## ఆరోగ్యం, భద్రత మరియు పర్యావరణం

**+ మరింత సమాచారం**

వెసూవియస్ కొరకు పని చేసే ప్రతి ఒక్కరూ కూడా తప్పనిసరిగా పాటించాల్సిన వెసూవియస్ ఆరోగ్య, భద్రత మరియు పర్యావరణ పాలసీల ద్వారా ఈ సూత్రాలకు మద్దతు అందించబడుతుంది.

ఆరోగ్యం, భద్రత మరియు పర్యావరణ విషయాలు ప్రధాన స్రవంతి యాజమాన్యం భాధ్యతలు, మా ఉద్యోగులు, ఖాతాదారులు, సరఫరాదారులు, కాంట్రాక్టర్లు, సందర్శకులు, సాధారణ ప్రజానీకం మరియు మా కార్యకలాపాల ద్వారా ప్రభావితం అయ్యే ఇతరుల ఆరోగ్యం మరియు భద్రతను మేం సంరక్షిస్తాం. మా కార్యకలాపాల్లోని ఆరోగ్య, భద్రత మరియు పర్యావరణ భావాల నుంచి ప్రజాఅందోళనలను మేం నిర్మాణాత్మకంగా పరిష్కరిస్తాం.

మేము :

- మా ఉద్యోగులు అందరికి కూడా ఆరోగ్యవంతమ్మైన, భద్రమ్మైన మరియు సురక్షిత పని వాతావరణాన్ని కల్పిస్తాం.
- మా ఆరోగ్య, భద్రత మరియు పర్యావరాణ అంశాలకు సంబంధించిన కట్టుబాట్లు మరియు బాద్యతలను తీర్చడం కొరకు తగిన మానవ మరియు పదార్థ వనరులను మరియు శిక్షణను అందించడం
- కొత్త ఉత్పత్తుల సంభావ్య పర్యావరణ ప్రభావాలను అభివృద్ధి దశలోనే పరిగణనలోకి తీసుకోవడం
- మానవ ఆరోగ్యం లేదా పర్యావరణంపై తీవ్రంగా ప్రభావం చూపించే పదార్థాల విడుదలను కనిష్టం చేయడం, సురక్షితం చేయడం లేదా, ఒకవేళ సాధ్యమైతే నిరోధించడం
- పదార్థాలు, శక్తి మరియు ఇతర వనరులను జాగ్రత్తగా ఉపయోగించడం ద్వారా వ్యర్థాలను తగ్గించడం మరియు రీసైక్లింగ్ అవకాశాలను గరిష్టం చేయడం
- మద్యం లేదా మాదక ద్రవ్యాల వినియోగానికి సంబంధించి ప్రమాదాలు లేదా పని వాతావరణం కల్పించడం

# 02

## వాణిజ్యం, ఖాతాదారులు, ఉత్పత్తులు మరియు సేవలు.

మా లక్ష్యాలు సాధించడానికి దీర్ఘకాలిక, సానుకూల ఖాతాదారుల సంబంధాలు అనేవి ఎంతో కీలకమైనవి. ఇప్పటికే ఉన్న మరియు సంభావ్య ఖాతాదారులతో, ఏజెంట్‌లతో, పంపిణీదారులతో, సరఫరాదారులతో మరియు ఇతర వ్యాపార భాగస్వాములతో వ్యవహరించేటప్పుడు, పరస్పర మర్యాద మరియు సమ్మకం ఆధారంగా సమగ్రత, అందరితో నిష్పాక్షికంగా మరియు ఏకరీతిగా వ్యవహరించడానికి సంబంధించిన ప్రశ్నించలేని పేరుప్రఖ్యాతులను మనం కొనసాగించాలి.

మేము :

- మేం ఎల్లప్పుడూ కూడా నమ్మకమైన, సురక్షితమైన మరియు ఖాతాదారుల అవసరాలను తీర్చే అత్యుత్తమ నాణ్యత కలిగిన ఉత్పత్తులను నిరంతరం అందిస్తాం.
- అత్యున్నత నాణ్యత, నమ్మకమైన ఆఫ్టర్ సేల్ సర్వీస్ అందిస్తాం.
- వెసూవియస్ గురించి స్పష్టమైన, వివేచనతో కూడిన మరియు ఉపయోగకరమైన సమాచారాన్ని మాత్రమే అందిస్తాం మరియు మా ఉత్పత్తులు మరియు సేవలకు సంబంధించి తప్పుడు లేదా తప్పుతోవ పట్టించే ప్రకటనల నుంచి దూరంగా ఉంటాం.
- ఆసక్తుల వైరుధ్యం, బహుమతులు మరియు లంచాలకు సంబంధించిన గ్రూపు పాలసీలకు కట్టుబడి ఉండటంతోసహా పారదర్శకంగా మొత్తం వ్యాపారాన్ని నిర్వహిస్తాం
- ఇతరుల గోప్యమైన సమాచారాన్ని సంరక్షిస్తాం మరియు ఉద్దేశించబడ్డ ప్రయోజనానికి మాత్రమే ఉపయోగించడం మరియు వ్యక్తిగత లాభాల కొరకు లేదా సరిగ్గా లేని వ్యాపార కార్యకలాపానికి ఉపయోగించం.

# 03

## లంచాలు మరియు అవినీతికి వ్యతిరేక విధానం

మా వ్యాపార నిర్వహణలో ఎలాంటి అవినీతి విధానాలను మేం సహించం. దీనిని సాధించడం కొరకు :

- వెసూవియస్, ఏజెంట్‌లు, ఉమ్మడి వెంచర్ భాగస్వాములు, దాని తరఫున వ్యవహరించే ఏ వ్యక్తి అయినా, లేదా మరోవిధంగా ప్రాతినిధ్యం వహించే ఎవరైనా సరఫరాదారులు లేదా ప్రభుత్వ ప్రతినిధులతో సహా ఏ వ్యక్తికైనా, తప్పుడు వ్యాపార ప్రయోజనాన్ని పొందడానికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా లంచం లేదా ప్రోత్సాహం వలే చెల్లింపులు లేదా ఏదైనా విలువైన దానిని అందించరాదు.
- మా లేదా మరొకరి వ్యక్తిగత భద్రత ప్రమాదంలో ఉన్నప్పుడు మినహా, మేం సులభతర చెల్లింపులు చేయము.
- వినోద కార్యక్రమాల్లో పాల్గొనడం మరియు ఆతిథ్యం అందించడం అనేది సాధారణ వ్యాపార కార్యకలాపంలో భాగం, ఇది అన్ని సంబంధిత పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని యోగ్యమైనదిగాను, సముచితంగాను మరియు తగినదిగా ఉంటుంది మరియు అవినీతి ప్రయోజనం భావనను రేకెత్తించదు.

**+ మరింత సమాచారం**

మా అవినీతి మరియు లంచాల వ్యతిరేక పాలసీలు మరియు సంబంధిత గ్రూపు వారీ సమ్మతి ప్రోత్సాహకాల ద్వారా ఈ సూత్రాలకు మద్దతు కల్పించబడుతుంది.

# 04

## ఉద్యోగులు మరియు మానవహక్కులు

వ్యక్తుల హోదాకు గౌరవం ప్రాతిపదికన మంచి విశ్వాసంతో ఉద్యోగులు వ్యవహరించాలి. వెసూవియస్ తాను కార్యకలాపాలను నిర్వహించే ప్రాంతంలో అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలను గుర్తిస్తుంది మరియు తన కార్యకలాపాల్లో బాలకార్మికులు లేదా బలవంతంగా కార్మికులను ఉపయోగించడాన్ని సహించదు.

మేము :

- మా ఉద్యోగులు చెప్పేది జాగ్రత్తగా వింటాం మరియు ఉత్పాదకత, పని నాణ్యత మరియు ఉద్యోగ పరిస్థితులను మెరుగుపరచడంలో వారిని నిమగ్నం చేస్తాం.
- జాతి, రంగు, జాతీయ, సంస్కృతిక, పుట్టిన జాతి, ప్రాంతం, లింగం, లైంగిక దృక్పథం, వయస్సు. వైకల్యత లేదా ఉద్యోగ పనితీరుకు సంబంధం లేదని అనువర్తించే చట్టం ద్వారా నిషేధించబడ్డ ఏదైనా ఇతర కారణాలతో సంబంధం లేకుండా వ్యక్తిగత సామర్ధ్యం, సాధించిన విజయాలు మరియు అనుభవం మరియు ప్రవర్తన ఆధారంగా రిక్రూట్‌మెంట్, ట్రైనింగ్, ప్రమోషన్, కెరీర్ అభివృద్ధి, తొలగించడం మరియు అదేవిధంగా ఉపాధి సంబంధించి అంశాలు నిష్పాక్షికంగా మరియు పారదర్శకంగా ఉండేలా చూస్తాం.
- వివక్ష లేదా వేధింపులను క్షమించకుండా ఉంటాం
- మా ఉద్యోగుల భౌతిక లేదా మానసిక స్వస్థతపై వ్యతిరేక ప్రభావం చూపించని పని వాతావరణాన్ని కల్పిస్తాం
- ఉద్యోగులకు వారి నైపుణ్యాలు మరియు అనుభవానికి తగ్గట్టుగా వ్యాపార విజయానికి వాస్తవికమైన మేరకు, ఉద్యోగులకు వేతనాలను చెల్లిస్తాం
- వారిపై ప్రభావం చూపించే మరియు గ్రూపువిజన్, లక్ష్యాలు మరియు ప్రణాళికపై ప్రభావం చూపించే ముఖ్యమైన అభివృద్ధి అంశాల్లో మా ఉద్యోగులకు సమాన పాత్ర కల్పిస్తాం
- ఉద్యోగులతో దాపరికం లేని, నిజాయితీ మరియు మర్యాదపూర్వకమైన రీతిలో మేం మాట్లాడతాం.
- ఎని సంబంధిత వివాదాలను పరిష్కరించడానికి సమర్ధవంతమైన ప్రక్రియలను నిర్వహిస్తాం
- ఉద్యోగుల రికార్డులు గోప్యంగా ఉంచడం మరియు చట్టబద్ధమైన వ్యాపార ప్రయోజనాల కొరకు మాత్రమే వ్యక్తిగత సమాచారం సేకరిస్తాం, ఉపయోగిస్తాం మరియు వెల్లడిస్తాం.

**+ మరింత సమాచారం**

ఈ సూత్రాలకు మా ఉద్యోగి పాలసీలు మరియు మానవ వనరుల పాలసీలు మద్దతు అందిస్తాయి.

# 05

## వెల్లడించడం మరియు పెట్టుబడి దారులు

వెసూవియస్ వాటాదారుల స్వంతం. స్థిరమైన మరియు లాభదాయక వృద్ధిని అదేవిధంగా భాగస్వాములకు విలువను అందించే బాధ్యతాయుతమైన రీతిలో మేం మా వ్యాపారాన్ని నిర్వహిస్తాం. వనరులను వివేకంగాను మరియు సమర్ధవంతంగానూ వినియోగించుకోవడం ద్వారా గ్రూపు ఆస్థులను సంరక్షించడం మరియు కాపాడటంలో ప్రత్యేక జాగ్రత్త వహించబడుతుంది.

మేము :

- మేం చేపట్టిన లావాదేవీలు, ఎంతో దృఢతరమైన నియంత్రణ వ్యవస్థ ద్వారా మద్దతు కల్పించబడి వ్యాపారం ఆర్థిక పరిస్థితికి కచ్చితంగా మరియు నిష్పాక్షికంగా ప్రతిబింబించే విధంగా మేం బుక్స్ మరియు రికార్డులను ఉంచుతాం.
- పెట్టుబడిదారులకు, క్రమం తప్పకుండా నకాలంలో గ్రూపు ఆర్థిక సమాచారం మరియు సంతులనం చేయబడ్డ గ్రూపు స్థితిని తేలికగా అర్ధం చేసుకునే విధంగా అందిస్తాం.
- కార్పొరేట్ పరిపాలనలో అత్యుత్తమ విధానాలను అమలు చేస్తాం
- పరిపాలన లేదా గ్రూపు వ్యాపారానికి సంబంధించి పెట్టుబడిదారుల ప్రశ్నలకు స్పష్టంగా ప్రతిస్పందిస్తాం.
- పెట్టుబడిదారులు అందరిని ఏకరీతిగాను మరియు నిష్పాక్షికంగా చూస్తాం మరియు మరొకరి ప్రయోజనాలను పణంగా పెట్టి ఒక పెట్టుబడిదారుడు లేదా పెట్టుబడిదారుల తరగతికి ప్రయోజనం చేకూర్చడాన్ని నిరోధిస్తాం.
- మన విధులను చేపట్టడంలో, మన సలహాదారులు మరియు ఆడిటర్‌లతో, మరియు పెట్టుబడి సమాజంతో సంభాషించేటప్పుడు నిక్కచ్చిగా, నిజాయితీ మరియు ప్రొఫెషనల్‌గా ఉంటాం.
- ప్రకటించేంత వరకు అంతర్గత సమాచారం మొత్తాన్ని గోప్యంగా ఉంచుతాం మరియు వెసూవియస్ షేర్ల అమ్మకాల వ్యాపారం కొరకు ఎన్నడూ ఉపయోగించం లేదా ఇతరులు అటువంటి ప్రయోజనం కొరకు ఎన్నడూ ఉపయోగించకుండా చూస్తాం.

**+ మరింత సమాచారం**

మా గవర్నెన్స్ పాలసీలు, ఫైనాన్షియల్ రిపోర్టింగ్ పాలసీలు మరియు కంపెనీ సెక్యూరిటీలు మరియు అంతర్గత సమాచారంపై వ్యవహరించే పాలసీలు ఈ సూత్రాలకు మద్దతును అందిస్తాయి.

# 06

## ప్రభుత్వం, సొసైటీ మరియు స్థానిక సమాజాలు

మేం ఎక్కడ వ్యాపారం చేసినా, మంచి కార్పొరేట్ సిటిజన్‌లుగా ఉండాలని కోరుకుంటాం. మేం రాజకీయ కార్యక్రమాలకు సంబంధించి పన్నుల చెల్లింపులతో సహా అన్ని జాతీయ మరియు స్థానిక చట్టాలు, శాసనాలు మరియు నియంత్రణలను పాటిస్తాం.

మేము :

- స్థానిక సంస్కృతికి సంబంధించి మా అంతట మేం అవగాహన పెంపొందించుకుంటాం, స్థానిక సమాజాలతో మేం వ్యవహోరించేటప్పుడు యోగ్యమైన, వినూత్నమైన మరియు సున్నితమైన అనుభవాలను గ్రూపులో పరచుకునేందుకు ప్రోత్సహిస్తాం.
- పాంతీయ మరియు స్థానిక చింతలు, ఆచారాలు మరియు సంప్రదాయాలకు మర్యాద ఇస్తాం మరియు పరిగణనలోకి తీసుకుంటాం.
- ఈ ప్రవర్తనా నియమావళితో పొందుపరచబడ్డ లంచాలు మరియు అవినీతి వ్యతిరేక సూత్రాలతో సహా, స్థానిక చట్టాలు మరియు నిబంధనలకు అనువుగా మా ప్రజా వ్యవహరాలను మా అంతట మేం నైతికంగా అనుసరిస్తాం

**+ మరింత సమాచారం**

మా మానవ వనరుల పాలసీల ద్వారా ఈ సూత్రాలకు మద్దతు అందించబడుతుంది.

# 07

## ఆసక్తుల వైరుధ్యం

ఉద్యోగులు, అధికారులు మరియు డైరెక్టర్‌లు గ్రూపు అత్యుత్తమ అసక్తులకు అనుగుణంగా వ్యవహరించడం అనేది విధి, మరియు వ్యక్తిగతంగా తమకు లేదా ఇతరులకు లాభాన్ని చేకూర్చేందుకు తమ స్థానాన్ని ఉపయోగించుకోరాదు లేదా గ్రూపు అత్యుత్తమ ఆసక్తులకు విరుద్ధంగా పనిచేయరాదు. ఏ వ్యక్తిగత ఆసక్తులు అయితే గ్రూపు ఆసక్తులతో వైరుధ్యత కలిగి ఉండేలా కనిపించడం లేదా మన విధుల ప్రదర్శనపై తప్పుగా ప్రభావం చూపిస్తాయో వాటిని పరిహరించాలి. ఆసక్తి వైరుధ్యతను అన్ని సమయాల్లో పరిహరించడం సాధ్యం కాకపోవచ్చు కనుక, ఉద్యోగి ఆసక్తులు లేదా వారి కుటుంబం మరియు దగ్గర సంబంధాల ఆసక్తులు, గ్రూపు ఆసక్తులతో వైరుధ్యంగా ఉండటం లేదా వైరుధ్యత చోటు చేసుకునే ప్రమాదం గణనీయంగా ఉన్నప్పుడు, యజమాని తక్షణం వారి డైరెక్ట్ లైన్ మేనేజర్‌కు వైరుధ్యం లేదా సంభావ్య వైరుధ్యం గురించి తెలియజేయాలి.

ఉద్యోగులు ఎన్నటికీ వీటిని చేయరాదు :

- యజమాన్యం నుంచి అటువంటి సంబంధానికి సంబంధించి పూర్వ ఆమోదం పొందకుండా గ్రూపుకు పోటిగా నిలిచే లేదా పోటీదారులతో వ్యాపారం చేసే లేదా చేయగల, బయట సంస్థలతో గ్రూపు తరఫున ఎలాంటి ప్రత్యక్ష లేదా పరోక్ష వ్యాపారం, ఆర్థిక లేదా ఇతర సంబంధాలను పెట్టుకొనరాదు.
- యాజమాన్యం నుంచి ముందస్తుగా అనుమతి పొందకుండా, వారికి లేదా సంబంధిత పక్షానికి వ్యక్తిగత ఆసక్తి ఉన్న ఏదైనా లావాదేపీవీలో గ్రూపుకు ప్రాతినిధ్యం వహించరాదు.
- గ్రూపు లేదా బిజినెస్ అసోసియేట్‌కు లేదా చెందిన గోప్యమైన సమాచారాన్ని తప్పుడు రీతిలో ఉపయోగించడం లేదా మరోవిధంగా వెల్లడించ కూడదు.
- గ్రూపుతో పోటీపడటం లేదా పోటీపడేవారికి సాయపడరాదు
- కమర్షియల్ ఎంటర్‌ప్రైజస్ వారి ఏదైనా బాహ్యాబోర్డుకు, అటువంటి బోర్డు మెంబర్‌షిప్ గ్రూపు మేనేజ్‌మెంట్  ద్వారా ఆమోదించబడి మరియు గ్రూపు అసక్తులతో ఎలాంటి వైరుధ్యం లేదని కనుగొన్నప్పుడు తప్ప పని చేయరాదు.
- ఎవరైనా బిజినెస్ అసోసియేట్ లేదా పోటీదారునితో బేరసారాలు చేయడం లేదా వ్యక్తిగత లబ్ధికొరకు డబ్బును స్వీకరించరాదు
- ఎవరైనా బిజినెస్ ఆసోసియేట్ లేదా పోటీదారుడి నుంచి వారి స్వతంత్రత లేదా వృత్తిపరమైన తీర్పుపై ప్రభావం కనపరచడం లేదా ప్రభావం కనపరిచేలా ఉండే ద్రవ్యేతర బహుమతి, సేవ లేదా ఏదైనా ఇతర వస్తువును ఆమోదించరాదు.

# 08

## పోటీదారులు

మేంపోటీని తీవ్రంగా తీసుకుంటాం, అయితే నిజాయితీగా మరియు చట్టవ్యతిరేక మార్గాల్లో పోటీదారులపై మేం ప్రయోజనాన్ని కోరుకోం.

మేము :

- మా పోటీదారులతో ఎన్నడూ వాణిజ్యపరమైన సున్నితమైన సమాచారం పంచుకోం (ధరలు, సామర్థ్యం, ఉత్పత్తి, అమ్మకాల వాల్యూం, మార్కెట్ షేర్లు, వాణిజ్య వ్యూహం లేదా ఖర్చులతో సహా).
- అసంగతమైన రీతిలో పోటీదారుకి సంబంధించిన సమాచారాన్ని పొందడం నుంచి నిరోధించం
- నిరోధకాత్మక లేదా చట్టవిరుద్ధ వ్యాపార విధానాల్లో ఎన్నడూ నిమగ్నం కాకపోవడం లేదా మార్కెట్ స్థితిని దుర్వినియోగం చేయం
- మా పోటిదారులు లేదా వారి ఉత్పత్తులకు సంబంధించి తప్పుడు లేదా తప్పుతోవ పట్టించే వ్యాఖ్యలు లేదా క్లెయింలతో సహా, అనైతిక పోటీలో నిమగ్నం కాకుండా నిరోధిస్తాం.

**+ మరింత సమాచారం**

మీ పోటీ మరియు అవిశ్వాస పాలసీల ద్వారా ఈ సూత్రాలకు మద్దతు కల్పించబడుతుంది.

## మాట్లాడటం

ఈ ప్రవర్తనా నియమావళి, చట్టం లేదా ఏదైనా పాలసీలతో వైరుధ్యత కనిపించే ప్రవర్తన లేదా నిర్ణయాల గురించి వారికి ఉండే ఏదైనా సందేహాలను యాజమాన్యంతో చర్చించేందుకు ఉద్యోగులు ప్రోత్సహించబడతారు. మీ అందోళనను దయచేసి మీ లైన్ మేనేజర్, మీ దేశంలోని సీనియర్ మేనేజర్ లేదా లీగల్ డిపార్ట్ మెంట్ సభ్యుని, ఎదుట లేవనెత్తండి. వ్యక్తిగతంగా నివేదించిన అన్ని అందోళనలు కూడా వ్యక్తిగతంగా పరిగణించ బడతాయి.

కంపెనీ కూడా ఒక స్వతంత్ర, గోప్యమైన 24 గంటల ఉద్యోగి వ్యాకులత హెల్ప్ లైన్ మరియు వెబ్ ఆధారిత సదుపాయాన్ని సైతం కల్పిస్తుంది, వీటి ద్వారా ఉద్యోగులు ఏమైన ఆందోళనలు ఉంటే వాటిని సమోదు చేయవచ్చు.

మంచి విశ్వాసంతో చేయబడ్డ ఏమైనా ఆందోళనకు సంబంధించి ఏ ఉద్యోగిపై జరిమానా విధించడం లేదా అసౌకర్యానికి గురి చేయడం జరగదు. బహిరంగంగా మాట్లాడేవారికి విరుద్ధంగా ప్రతీకారం తీర్చుకోవడం సహించబడదు.

## అది పనిచేస్తున్నట్టుగా ధృవీకరించుకోవడం

మా ప్రవర్తనా సూత్రాలకు కట్టుబడి ఉండే రీతిలో మేం ఎల్లప్పుడూ మా వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తాం. చాలా సందర్భాల్లో, యోచనాపూర్వక నిర్ణయం తీసుకోవాలి. ప్రవర్తనా నియమావళి అర్థం లేదా పరిధి గురించి ఒకవేళ మీకు ఏదైనా సందేహం ఉన్నట్టయితే దయచేసి మీ సూపర్‌వైజర్ లేదా ఇతర గ్రూప్ ఆధారిటీని సంప్రదించండి.

ఈ ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉండకపోవడం వల్ల వెసూవియస్‌కు అదేవిధంగా వ్యక్తిగతంగా ఉద్యోగులకు అవరాధం, పెనాల్టీలు, పేరుప్రఖ్యాతులకు విఘాతం మరియు నేర బాధ్యతపరంగా పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి. ఈ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించినట్టుగా అనుమానించినా లేదా గుర్తించినా,తగిన పరిశోధన నిర్వహించబడుతుంది. వర్తించే చోట, ఉద్యోగం నుంచి తొలగించడం వరకు, క్రమశిక్షణా చర్యల తీసుకోవడం ద్వారా నివారణ చర్యలు చేపట్టబడతాయి.

ఈ ప్రవర్తనా నియమావళి నియమిత కాలపరిమితిలో సమీక్షించబడుతుంది. ఇది ఏవిధంగా అనుసరించబడుతున్నదనే విషయాలను సైతం మేం పర్యవేక్షస్తాం. ఈ ప్రవర్తనా నియమావళికి సంబంధించిన ఏమైనా వ్యాఖ్యాలు గ్రూప్ జనరల్ కౌన్సిల్‌కు రిఫర్ చేయబడతాయి.

## నేను ఎక్కడ అదనవు సమాచారాన్ని పొందవచ్చు?

అనుబంధ పాలసీల కాపీలతో మరింత సమాచారం కొరకు, దయచేసి వెసూవియస్ ఇంట్రానెట్‌ని సందర్శించండి లేదా లీగల్ డిపార్ట్‌మెంట్ మీ స్థానిక సభ్యుడిని సంప్రదించండి. www.vesuvius.com వద్ద ప్రవర్తనా నియమావళి ఎలక్ట్రానిక్ వెర్షన్ లభ్యం అవుతుంది.

VESUVIUS

Vesuvius plc
165 Fleet Street
London EC4A 2AE

T +44 (0)20 7822 0000
www.vesuvius.com

Telegu_2019